## SKILL ENHANCEMENT WORKSHOP

One day workshop on " Entrepreneur Skills" at JNTUHUCEM on 20/08/2025 at 10.45 AM which is going to organized by MSME-ALEEP in collaboration with Directorate of Entrepreneurship Innovation Start-Ups(DEIS).

ఈనాడు
epaper.eenadu.net



# ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

**కమాన్‌పూర్(సెంటినరీకాలనీ), న్యూస్‌టుడే:** ఇంజినీరింగ్ విద్యార్థులు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని జేఎన్టీయూ హైదరాబాద్ వైస్ ఛాన్స్‌లర్ కిషన్ కుమార్‌రెడ్డి అన్నారు. అసోసియేషన్ ఆఫ్ లేడి ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా(ఆలీప్) ఆధ్వర్యంలో ప్రపంచ బ్యాంకు నిధులతో భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న రైజింగ్ అండ్ అక్సలరేటింగ్ అండ్ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల(ఎంఎస్‌ఎంఈ) స్థాపనలో భాగంగా తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సంయుక్తంగా మంథని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. డైరెక్టర్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఇన్నోవేషన్ అండ్ స్టార్టప్ ప్రొఫెసర్ ఆర్.శ్రీదేవి నేతృత్వంలో జేఎన్టీయూ పరిధిలో ఉన్న అనుబంధ కళాశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కార్యక్రమ ప్రాంభోత్సవంలో యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ కిషన్‌కుమార్ రెడ్డి, డైరెక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు ఆన్‌లైన్ ద్వారా విద్యార్థులకు సందేశాలు ఇచ్చారు. వైస్ ప్రిన్సిపల్ ఉదయ్‌కుమార్, మేనేజర్ నవీన్‌కృష్ణ, స్టార్టప్ ఫౌండర్ సాజీద్, సమన్వయకర్త వంశీ, ప్లేస్‌మెంట్ ఇన్‌ఛార్జి కావ్య పాల్గొన్నారు.



విద్యార్థులతో ప్రొఫెసర్ శ్రీదేవి, తదితరులు

సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక

21 Aug 2025 - Page 5
www.suryavelugu.com - 8985586689

# జేఎన్టీయూ విద్యార్థులు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి



జేఎన్టీయూ హైద్రాబాద్ వైస్ ఛాన్స్ లర్ కిషన్ కుమార్ రెడ్డి

**రామగిరి ఆగస్టు 20 సూర్య న్యూస్:** జేఎన్టీయూ ఇంజనీరింగ్ విద్యార్థులు ఉద్యోగాలు పొందడం కాకకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని జేఎన్టీయూ హైద్రాబాద్ వైస్ ఛాన్స్ లర్ టీ. కిషన్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. అసోసియేషన్ ఆఫ్ లేడి ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా(అలీప్) ఆధ్వర్యంలో ప్రపంచ బ్యాంకు నిధులతో భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న రైజింగ్ అండ్ ఆక్సలరేటింగ్ అండ్ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఇ) స్థాపనలో భాగంగా తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సంయుక్తంగా రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. డైరెక్టర్ ఆఫ్ ఎంటర్ప్రెన్యూర్షిప్, ఇన్నోవేషన్ అండ్ స్టార్టప్ ప్రొఫెసర్ ఆర్. శ్రీదేవి నేతృత్వంలో జెఎన్టియు హైద్రాబాద్ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అనుబంధ కళాశాలల్లో ఇట్టి కార్యక్రమాలను వైస్ ఛాన్స్ లర్ ప్రోత్సాహంతో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం యువ అంకుర సంస్థలకు, ఔత్సాహికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ విజయ్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్ రావు, ఆన్ లైన్ ద్వారా విద్యార్థులకు సందేశాలు ఇచ్చారు. మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేస్తున్న ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సదస్సులో పాల్గొన్న 250 మంది విద్యార్థులకు 15 రోజుల పాటు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం, ప్రభుత్వ ఫడింగ్ స్కీంల, నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ అవగాహన సదస్సులో 15 మంది ఔత్సాహిక విద్యార్థులు అంకుర, నూతన ఆలోచనలను ప్రదర్శించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 500 అంకుర సంస్థలను తెలంగాణలో ఏర్పాటు చేసి ఇందులో ఉన్న ఔత్సాహికులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. అలీప్ డైరెక్టర్ కన్నెగంటి రమాదేవి, చీఫ్ ఇన్నోవేషన్ అధికారి డాక్టర్ జహారుల్లా రూపకల్పనతో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం. ఉదయ్ కుమార్, అలీప్ తరపున ఇంకుబేషన్ మేనేజర్ ఎ. నవీన్ కృష్ణ, స్టార్టప్ ఫౌండర్ సాజీద్, సమన్వయకర్త వంశీ, ప్లేస్మెంట్ ఇంచార్జి కావ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
21 Aug 2025 - Page 10



## ఉద్యోగాలు పొందడం కాకుండా

# ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

### -వైస్ ఛాన్సిలర్ టి.కిషన్ కుమార్ రెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఇంజనీరింగ్ విద్యార్థులు ఉద్యోగాలు పొందడం కాకకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని జెఎన్టియు హైదరాబాద్ వైస్ ఛాన్సిలర్ టి.కిషన్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (అలీప్) ఆధ్వర్యంలో ప్రపంచ బ్యాంకు నిధులతో భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న రైజింగ్ అండ్ ఆక్సలరేటింగ్ అండ్ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఇ) స్థాపనలో భాగంగా తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సంయుక్తంగా మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. డైరెక్టర్ ఆఫ్ ఎంటర్ప్రెన్యూర్షిప్, ఇన్నోవేషన్ అండ్ స్టార్టప్ ప్రొఫెసర్ ఆర్ శ్రీదేవి నేతృత్వంలో జేఎన్టీయూ హైదరాబాద్



పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అనుబంధ కళాశాలలో ఇట్టి కార్యక్రమాలను వైస్ ఛాన్సిలర్ ప్రోత్సాహంతో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం మంథని కళాశాలలో జరిగిన కార్యక్రమంలో భాగంగా యువ అంకుర సంస్థలకు, ఔత్సాహికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమ ప్రారంభోత్సవంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ టి.కిషన్ కుమార్ రెడ్డి, రెక్టర్ విజయ్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావులు ఆన్ లైన్ ద్వారా విద్యార్థులకు సందేశాలు ఇచ్చారు. మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేస్తున్న ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సదస్సులో పాల్గొన్న 250 మంది విద్యార్థులకు 15 రోజుల పాటు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం, ప్రభుత్వ ఫడింగ్ స్కీంల, నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. అవగాహన సదస్సులో 15 మంది ఔత్సాహిక విద్యార్థులు అంకుర, నూతన ఆలోచనలను ప్రదర్శించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 500 అంకుర సంస్థలను తెలంగాణలో ఏర్పాటు చేసి ఇందులో ఉన్న ఔత్సాహికులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. అలీప్ డైరెక్టర్ కన్నెగంటి రమాదేవి, చీఫ్ ఇన్నోవేషన్ అధికారి డాక్టర్ జహురుల్లా రూపకల్పనతో జరిగిన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ కుమార్, అలీప్ తరపున ఇంకుబేషన్ మేనేజర్ ఎ.నవీన్ కృష్ణ, స్టార్టప్ ఫౌండర్ సాజిద్, సమన్వయకర్త వంశీ, ప్లేస్మెంట్ ఇంచార్జ్ కావ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

www.manatelangana.news
మన తెలంగాణ

# ఇంజనీరింగ్ విద్యార్థులు ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలి



మన తెలంగాణ/రామగిరి: ఇంజనీరింగ్ విద్యార్థులు ఉద్యోగాలు పొందడం కాకకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని జెఎన్‌టియు హైద్రాబాద్ వైస్ ఛాన్సలర్ టి కిషన్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. అసోసియేషన్ ఆఫ్ లేడి ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (అలీప్) ఆధ్వర్యంలో ప్రపంచ బ్యాంకు నిధులతో భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న రైజింగ్ అండ్ ఆక్సలరేటింగ్ అండ్ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఇ) స్థాపనలో భాగంగా తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సంయుక్తంగా మంథని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్స్‌పాల్ బి విష్ణువర్ధన్ అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. డైరెక్టర్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఇన్నోవేషన్ అండ్ స్టార్టప్ ప్రొఫెసర్ ఆర్ శ్రీదేవి నేతృత్వంలో జెఎన్‌టియు హైద్రాబాద్ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అనుబంధ కళాశాలల్లో ఇట్టి కార్యక్రమాలను వైస్ ఛాన్సలర్ ప్రోత్సాహంతో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం మంథని కళాశాలలో జరిగిన కార్యక్రమంలో భాగంగా యువ అంకుర సంస్థలకు, ఔత్సాహికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమ ప్రారంభోత్సవంలో యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ టి కిషన్‌కుమార్‌రెడ్డి, రెక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిష్టార్ వెంకటేశ్వర్‌రావ్‌లు ఆన్‌లైన్ ద్వారా విద్యార్థులకు సందేశాలు ఇచ్చారు. మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేస్తున్న ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సదస్సులో పాల్గొన్న 250 మంది విద్యార్థులకు 15 రోజుల పాటు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం, ప్రభుత్వ ఫడింగ్ స్కీంల, నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. అవగాహన సదస్సులో 15 మంది ఔత్సాహిక విద్యార్థులు అంకుర, నూతన ఆలోచనలను ప్రదర్శించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 500 అంకుర సంస్థలను తెలంగాణలో ఏర్పాటు చేసి ఇందులో ఉన్న ఔత్సాహికులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. అలీప్ డైరెక్టర్ కన్నెగంటి రమాదేవి, ఛీఫ్ ఇన్నోవేషన్ అధికారి డాక్టర్ జహూరుల్లా రూపకల్పనతో జరిగిన కార్యక్రమంలో వైస్ ప్రిన్స్‌పాల్ ఎం ఉదయ్‌కుమార్, అలీప్ తరపున ఇంకుబేషన్ మేనేజర్ ఎ నవీన్‌కృష్ణ, స్టార్టప్ ఫౌండర్ సాజీద్, సమన్వయకర్త వంశీ, ప్లేస్‌మెంట్ ఇంచార్జి కావ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

మన తెలంగాణ
Thu, 21 August 2025
https://epaper.manatelangana.news/c/779

ABN ఆంధ్రజ్యోతి

# ఉద్యోగం కల్పించేలా విద్యార్థులు ఎదగాలి

రామగిరి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగం సాధించేవిధంగా కాకుండా పలువురికి ఉద్యోగం కల్పించే లక్ష్యంతో విద్యార్థులు ఎదగాలని జెఎన్‌టీయూ వైస్‌చాన్స్‌లర్ కిషన్‌కుమార్‌రెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా(అలీప్)ఆధ్వర్యంలో ప్రపంచబ్యాంకు నిధులతో భారతప్రభుత్వం నిర్వ హిస్తున్న రైజింగ్ అండ్ యాక్సలరేటింగ్ అండ్, సూక్ష్మ, చిన్న, మధ్య తరహాపరిశ్రమల(ఎంఎస్‌ఎంఈ)స్థాపనలో భాగంగా తెలంగాణప్రభుత్వం పరిశ్రమలశాఖ, జిల్లా గ్రామీణఅభివృద్ధిసంస్థ సంయుక్తంగా మంథని జెఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్స్‌పాల్ విష్ణువర్ధన్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. డైరెక్టర్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఇన్నోవేషన్ అండ్ స్టార్టప్ ప్రొఫెసర్ ఆర్ శ్రీదేవి నేతృత్వంలో జెఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో యువ అంకుర సంస్థలకు, ఔత్సాహికులకు అవగాహన కల్పించారు. యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ కిషన్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు ఆన్‌లైన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసదస్సుకు హాజరైన250మంది విద్యార్థులకు 15రోజులపాటు స్కిల్‌డెవలప్‌మెంట్ ప్రోగ్రాం, ప్రభుత్వం ఫడింగ్ స్కీంల, నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అలీప్ డైరెక్టర్ కన్నెంటి రమాదేవి, చీఫ్ ఇన్నోవేషన్ అధికారి డాక్టర్ జహూరుల్లా, వైస్ ప్రిన్స్‌పాల్ ఉదయ్‌కుమార్,మేనేజర్ నవీన్‌కృష్ణ,సాజీద్,వంశీ,కావ్యతదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్

21/08/2025 | Peddapally District | Page : 2
Source : https://epaper.andhrajyothy.com